ఊరూరా కల్యాణోత్సవ వైభోగం

మంగళ వాయిద్యాల మధ్య, ముల్లోకాలు మురిసే విధంగా మూడుముళ్ల బంధంతో శ్రీరాముడు, సీతమ్మ ఒక్కటైన మధుర క్షణాలు భక్తులను మంత్రముగ్ధుల్ని చేశాయి. అభిజిత్ ముహూర్తాన సీతారాములు ఒక్కటైన వేడుక అందరి మదిని ఆనందంలో ముంచెత్తింది. ఈ లోక కల్యాణం చూసిన కనులదే భాగ్యమైంది. రాయదుర్గం, కళ్యాణదుర్గం ,ఉరవకొండ నియోజకవర్గాల్లోని రామాలయాలు, హనుమ క్షేత్రాల్లోనూ బుధవారం నవమి వేడుకలు వైభవంగా జరిగాయి.

– సాక్షి, నెట్‌వర్క్


వజ్రకరూరు మండలం పందికుంటలో సీతారాముల రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం


ఉరవకొండ: ఆంజనేయస్వామి ఆలయంలో రాముడి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ


కూడేరు: కోదండరామాలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం


దేవరెడ్డిపల్లిలో రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి


జమ్మిచెట్టుకు ప్రదక్షిణలు చేస్తున్న తలారి రంగయ్య దంపతులు


బెళుగుప్ప రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు


పందికుంటలో సీతారాముల మూల విరాట్


రథోత్సవంలో పాల్గొన్న మెట్టు విశ్వనాథ్ రెడ్డి , ఉపేంద్రరెడ్డి


రాయదుర్గం: ఒకే వేదికపై కొలువుదీరిన సీతారామ, లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు


కళ్యాణదుర్గంలో అలంకరణలో సీతా, రామలక్ష్మణులు


కనుకూరులో రామలింగేశ్వరస్వామి రథోత్సవ దృశ్యం


ఉరవకొండ కోదండరామస్వామి ఆలయంలో స్వామికి విశేష పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


బొమ్మనహాల్‌లో అలంకరణలో సీతారాములు


ఉరవకొండ కోదండరామస్వామి ఆలయంలో స్వామికి విశేష పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


ఉరవకొండ పార్కు ఆంజనేయస్వామి ఆలయం లో కల్యాణోత్సవం జరిపిస్తున్న దృశ్యం


రాయదుర్గంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించిన దృశ్యం


రాయదుర్గంలోని నగరేశ్వర ఆలయంలో కల్యాణోత్సవం జరిపిస్తున్న అర్చకులు


రాయదుర్గం: సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


కూడేరు: సీతారాములకు కల్యాణం జరిపిస్తున్న పురోహితులు

క్లుప్తంగా

జగన్‌ను మరోమారు సీఎం చేసుకుందాం

- ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ, వైఎస్సార్‌సీపీ నేత ఉమా


వై.విశ్వేశ్వరరెడ్డి, ఉమామహేశ్వర నాయుడును సన్మానిస్తున్న నాయకులు

బెళుగుప్ప/కళ్యాణదుర్గం రూరల్: సంక్షేమ పథకాల సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమా మహేశ్వరనాయుడు పిలుపునిచ్చారు. బుధవారం కళ్యాణదుర్గం క్యాంపు కార్యాలయంలో ఉమామహేశ్వరనాయుడును ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి కలిశారు. ఆయన్ను సన్మానించారు. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ స్థితిగతులపై చర్చించి, ప్రచార కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పార్టీ బెళుగుప్ప మండల కన్వీనర్ మచ్చన్న, పార్టీ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్, అశోక్, రమనేపల్లి సర్పంచ్ రమేష్, పార్టీ యువత అధ్యక్షులు తిమ్మారెడ్డి, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ విజయ సంకల్పయాత్ర

ఉరవకొండ: పట్టణంలోని 3, 4 వార్డుల్లో గురువారం విజయ సంకల్పయాత్ర మధ్యాహ్నం 3గంటల నుంచి ప్రారంభమవుతుందని పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ యువజన విభాగం రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందన్నారు.

నేడు ‘ఇంటింటికీ విశ్వన్న’

విడపనకల్లు: మండలంలోని చీకలగురికి, పెద్ద కొట్టాలపల్లి గ్రామాల్లో గురువారం సాయంత్రం 3 గంటలకు ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ‘ఇంటింటికీ విశ్వన్న’ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసన్న, జేసీఎస్ మండల కన్వీనర్ బసన్న, ఎంపీపీ కరణం పుష్పావతి తెలిపారు.

ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు


ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన దృశ్యం

కూడేరు: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాలు, ప్రధాన రహదారులు, అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నట్లు సీఐ శివరాముడు తెలిపారు. కూడేరులో అనంత వెంకటరెడ్డి కాలనీ వద్ద అనంతపురం–బళ్లారి ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్ పోస్టు వద్ద బుధవారం రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు.

నేడు పంచరత్నాలు నాటక ప్రదర్శన

వజ్రకరూరు: మండలంలోని పందికుంటలో శ్రీరామనవమిని పురస్కరించుకుని గురువారం రాత్రి 9 గంటలకు పంచరత్నములు నాటకాన్ని ప్రదర్శించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. నాటకంలో భాగంగా రామాంజినేయ యుద్ధం, చింతామణి, గయో పాఖ్యానం, బాలనాగమ్మ, సత్యహరిశ్చంద్ర తదితర నాటకాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో రథోత్సవం


సనపలో రథాన్ని లాగుతున్న భక్తులు

ఆత్మకూరు: మండలంలోని సనప గ్రామంలో బుధవారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాములకు కల్యాణం జరిపించారు. అనంతరం గ్రామంలో రథోత్సవం నిర్వహించారు. స్వామి ఉత్సవ విగ్రహాలను రథంలో కొలువుదీర్చారు. అనంతరం భక్తులు, గ్రామస్తులు అందరూ జైశ్రీ రామ్ అంటూ రథాన్ని ముందుకు లాగారు. అనంతరం స్వామికి పూజా కార్యక్రమాలు చేపట్టారు.

రేపు చెన్నకేశవస్వామి రథోత్సవం

విడపనకల్లు: మండల పరిధిలోని కరకముక్కల గ్రామంలో ఈనెల 19న గ్రామస్తుల ఆధ్వర్యంలో చెన్నకేశవస్వామి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. శ్రీరామనవమి పురస్కరించుకొని చెన్నకేశవస్వామి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపింది.

అన్ని వర్గాల అభ్యున్నతే జగనన్న ధ్యేయం



జక్కలవడికిలో ప్రజలకు అభివాదం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి ,నేత్రపల్లిలో ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

– ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

కణేకల్లు: అన్నివర్గాల అభ్యున్నతే సీఎం జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని జక్కలవడికి, గెనిగెర, అంబాపురం గ్రామాల్లో జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు హనుమంతరెడ్డి, బోయ రామకృష్ణ, గిర్రప్పరెడ్డి, భాస్కర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, గౌని రాజశేఖర్‌రెడ్డి, గోపాల్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు అడుగడుగునా ఆయనకు బ్రహ్మరథం పట్టారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, ప్రజలు ఆయనకు శాల్వ కప్పి, పూలమాలలేసి సత్కరించారు. ‘అమ్మఒడి’, జగనన్న విద్యాదీవెన, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ భరోసా లాంటి పథకాలతో తమకు మంచి చేసిన జగనన్నకు తప్పక ఓటేస్తామని ప్రజలు మెట్టుకు భరోసా ఇచ్చారు. ప్రచార రథమెక్కి గ్రామ పురవీధుల్లో రోడ్ షో చేసిన మెట్టు ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

చంద్రబాబు అధికారంలోకొస్తే మళ్లీ క్షామమే..

చంద్రబాబు, కరువు కవల పిల్లలు అని, ఆయన అధికారంలోకొస్తే మళ్లీ క్షామమేనని మెట్టు గోవింద రెడ్డి విమర్శించారు. రైతులు, కూలీలు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే జగనన్నకు ఓటేసి సీఎం చేసుకోవాలన్నారు. జగనన్న పాలనలో వర్షాలు సమృద్ధిగా కురిసి అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి సైతం శూన్యమన్నారు. జగనన్న పాలన అభివృద్ధికి ఓ మార్క్‌గా నిలిచిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, కణేకల్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్ప చౌదరి, మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న, మాజీ సర్పంచు రామకృష్ణ, పర్వతరెడ్డి, బోయ రమేష్, భీమిరెడ్డి, బలరాం, పాటిల్ చెన్నకేశవ రెడ్డి, యంద్రకాయల మన్నూరప్ప, కెంగుట రామిరెడ్డి, బోగిరెడ్డి, అశోక్, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, హనుమంతరావు, పర్వతరెడ్డి, హళ్లి నాగరాజు, మారెంపల్లి నాగరాజు పాల్గొన్నారు.

జగన్ పాలనలో అభివృద్ధి పరుగులు

గుమ్మఘట్ట: కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మండలంలోని నేత్రపల్లి, బేలోడు, రంగచేడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు గౌని ఉపేంద్రరెడ్డి, భవాని, రామకృష్ణారెడ్డి, మారెక్క, శ్యామలమ్మ, అరుణ్‌కుమార్, గోవింద, సురేశ్, వినూత, ఉమేష్‌రెడ్డి, రమేష్, అనిల్, మెట్టు విశ్వనాథరెడ్డి, ఆర్టీ లక్ష్మీ కాంతారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, పైతోట సంజీవ, వన్నప్ప, తాళ్లకెర వీరభద్రారెడ్డి, టీటీపీ గోవిందు, బేలోడు రామాంజనేయులు, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రచారం

కంబదూరు: మండలంలోని చెన్నంపల్లిలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య సోదరుడు తలారి కృష్ణ బుధవారం ప్రచారం చేశాడు. మండల నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌పీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తిమ్మరాయుడు, డాక్టర్ బొమ్మయ్య, ఎంపీటీసీ నరేంద్ర, శివారెడ్డి, మల్లారెడ్డి, క్రాంతి, చిన్న అక్కులప్ప, ఓబుళపతి, లింగమయ్య, ఈశ్వరయ్య, సాయి, తిమ్మన్న, సన్నప్పయ్య, చిన్న నాగన్న, బాలయ్య, కిరణ్, గంగాధర, వెంకటేశులు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని శెట్టూరు, ముచ్చర్లపల్లి, కనుకుమారు, లక్ష్మంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య కుటుంబ సభ్యులు, జెడ్పీటీసీ మంజునాథ, కన్వీనర్ శివన్నయాదవ్, మాజీ మండల కన్వీనర్ సోమనాథరెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, హరినాథ రెడ్డి, బొమ్మజ్జి రమేష్, చెవుల కిష్టప్ప, వీరాంజనేయులు, ముత్యాలు, సర్పంచ్ వెంకటేశులు, నాగరాజు, ఎంపీటీసీ ప్రహ్లాద, కిష్టప్ప, విజయ్, మాధయ్య పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : మండలంలోని ముప్పలకుంట, బ్రహ్మసముద్రం, బొమ్మగానిపల్లి తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ప్రచారం చేశారు. ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు, రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గంగాధరప్ప , ఎస్సీసెల్ దేవపుత్ర, పాతలింగప్ప , బొజ్జప్ప , రవికుమార్, తిప్పేస్వామి, క్రిష్టప్ప, బలరాముడు, నాగేంద్ర , ఎర్రిస్వామి , చిత్తయ్య , రఘు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


చెన్నంపల్లిలో ప్రచారం చేస్తున్న తలారి కృష్ణ

రంగయ్యను గెలిపించండి

కళ్యాణదుర్గం రూరల్: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యను గెలిపించాలని 23వార్డు కౌన్సిలర్ అర్చన మున్సిపాలిటీలోని 23వార్డులో బుధవారం ప్రచారం చేసింది. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ తిప్పేస్వామి, మహిళ అధ్యక్షురాలు మారెక్క, కార్యకర్తలు శ్రావణి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

తలారి రంగయ్య గెలవాలని పూజలు

బ్రహ్మసముద్రం : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య భారీ మెజార్టీతో గెలవాలని సంతె కొండాపురానికి చెందిన కొర్లకుంట రాము రామలింగేశ్వర స్వామికి బుధవారం పూజలు చేశాడు. అనంతరం గ్రామంలో మేము సిద్ధం– మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి రంగయ్యకు ఓటు వేయాలని అభ్యర్థించాడు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో పార్టీనేత ఉమా మహేశ్వరనాయుడు తదితరులు

కంబదూరు: మండలంలోని జెల్లిపల్లి గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. బుధవారం రాత్రి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో టీడీపీ కార్యకర్తలు అనిల్, సతీష్, బోయ రమేష్, బోయ గంగాధర్,బాషా,రామన్న,నాగరాజు,మాల అంజి వైఎస్సార్‌సీపీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద,సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, నాయకులు తిమ్మరాజు, రామాంజి, బోయ కిష్టప్ప,ఆంజనేయులు,రమేష్, చిరంజీవి, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: దొడగట్ట గ్రామానికి చెందిన టీడీపీ నాయకురాలు తులసమ్మ, తోపాటు 15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీనేత ఉమా మహేశ్వరనాయుడు సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు. కార్యక్రమంలో దొడగట్ట నారాయణ, సత్తి, సచివాలయ కన్వీనర్ గోవిందప్ప, బసవరాజు, తలారి పాలన్న, చిత్తయ్య, రామాంజినేయులు, గంగన్న, ఎర్రిస్వామి, రాజు, బసిరెడ్డి, తదితరుల పాల్గొన్నారు.

రెండు గంటల్లోపే తిరిగి సొంత గూటికి..



వైఎస్సార్‌సీపీలోకి తిరిగి వచ్చిన పాలవెంకటాపురం, ఎర్రప్పదొడ్డి గ్రామస్తులు

బ్రహ్మసముద్రం : తామంతా వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతామని మండలంలోని పాలవెంకటాపురం, ఎర్రప్ప దొడ్డి గ్రామస్తులు తెలియజేశారు. టీడీపీ అభ్యర్థి అమిలినేని మెప్పు పొందేందుకు ఆపార్టీ మండల కన్వీనర్ శ్రీరాములు బలవంతంగా పార్టీలోకి చేర్చుకున్నారు. పార్టీలోకి చేరి రెండు గంటలు కూడా గడవక ముందే తిరిగి సొంత పార్టీలోకి వచ్చారు. వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతామని, తమను బలవంతంగా పార్టీలోకి చేర్చుకున్నారని తేల్చి చెప్పారు.

పేకాట స్థావరాలపై దాడులు

బెళుగుప్ప: మండలంలోని దుద్దేకుంట, కోనంపల్లి గ్రామాల మధ్య పేకాట స్థావరాలపై పోలీసులు బుధవారం దాడి చేశారు. ఏడుగురిని అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.25,190 నగదు, ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.

నలుగురు జూదరుల అరెస్ట్

గుమ్మఘట్ట: గోనబావి సమీపంలో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.51,200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు.


ఉంతకల్లులో ప్రచారం చేస్తున్న మెట్టు యశోదమ్మ

ఉంతకల్లులో యశోదమ్మ ప్రచారం

బొమ్మనహాళ్: మండలంలోని ఉంతకల్లులో మెట్టు యశోదమ్మ ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓట్లేసి తన భర్త మెట్టు గోవిందరెడ్డిని ఎమ్మెల్యేగా, శంకరనారాయణను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉషారాణి, సర్పంచ్ ముక్కన్న, ఎంపీటీసీ వనజాక్షి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి నామినేషన్ల జాతర


మాట్లాడుతున్న ఆర్‌డీఓ రాణీసుస్మిత


మాట్లాడుతున్న ఆర్ఓ కరుణకుమారి

రాయదుర్గం: ఈనెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆర్ఓ కరుణకుమారి తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై ఆమె విలేకరులతో మాట్లాడారు. నామినేషన్ల దాఖలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రభుత్వ సెలవుల్లో మినహా మిగతా పని రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని ఆర్వో తెలిపారు.

కళ్యాణదుర్గం రూరల్: నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతున్నట్లు ఆర్‌డీఓ రాణీ సుస్మిత తెలిపారు.బుధవారం స్థానిక ఆర్‌డీఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆర్‌డీఓ రాణీసుస్మిత (రిటర్నింగ్ ఆఫీసర్) మాట్లాడుతూ నేటి నుంచి ఈ నెల 25 వరకు ఆర్‌డీఓ కార్యాలయం వద్ద నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడుతాయన్నారు. 26 నుంచి నామినేషన్లను పరిశీలించనున్నట్లు తెలిపారు.